
## ఓటింగ్ సరళిపై

# నేతల ఆరా..

◆ రిజల్ట్స్ కోసం ఉత్కంఠంగా ఎదురుచూపులు ◆ నమోదైన ఓటింగ్‌పై గ్రామాల్లో చర్చలు



జడ్చర్లటౌన్, డిసెంబర్ 1 : జడ్చర్ల నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఓటింగ్ సరళిపై రాజకీయ పార్టీల నాయకులు పోలింగ్ భూత్‌ల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా నమోదైన ఓట్లకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఏఏ కేంద్రలలో ఎంత మంది ఓటర్లకు ఎన్ని ఓట్లు పోలయ్యాయి.. అనే వివరాలను తెలుసుకుంటున్నారు. పోలైన ఓట్లలో తమకు అనుకూలంగా ఎన్ని ఓట్లు పడ్డాయో లెక్కలు వేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీగా పోటీ కనిపించడంతో ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీకి ప్రజలు అవకాశం కల్పిస్తారన్న విషయంపై చర్చ జరుగుతున్నది. ఈనెల 3వ తేదీన జరుగనున్న కౌంటింగ్ నేపథ్యంలో రిజల్ట్స్ కోసం జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలోని జడ్చర్ల, మిడ్జిల్, ఉర్కొండ, బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట మండలాల్లో మొత్తం 274 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 2,20,244 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,10,783 మంది పురుషులు, 1,09,456 మంది మహిళలు, ఐదుగురు ఇతర ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో మొత్తం 81.11 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. ప్రధానంగా మహిళల ఓటిం గ్ శాతం అధికంగా నమోదైన క్రమంలో ఎవరికీ వారు తమకు అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. అలాగే కొత్త ఓటర్ల ఓటింగ్ ప్రభావం ఎలా ఉంటుందనే విషయంపై చర్చ జరుగుతుంది. ఈ ఎన్నికల్లో ఎవరూ గెలిచిన స్వల్ప మెజార్టీతోనే గెలుస్తారని రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి. ఇది ఇలా ఉండగా జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 9 ఏండ్లలో కాలంలో నియోజకవర్గంలో అన్ని వి ధాలా అభివృద్ధి చేసిన క్రమంలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మరోసారి అవకాశం ఇస్తారని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హ్యాట్రిక్ విజ యం సాధిస్తారని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తమ నాయకుడి గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

ఇది ఇలా ఉండగా ఈ ఎన్నికల్లో పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులు మాత్రం తమకు ఏ మేరకు ఓట్లు వచ్చే అవకాశాలున్నాయో విశ్లేషించుకుంటున్నారు.



అన్నదాన ప్రభును సన్మానిస్తున్న గురుస్వాములు

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

బాలానగర్, డిసెంబర్ 1 : మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఉప సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు తెప్పమణి ముదిరాజ్ స్వాములకు భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి సమర్పించారు. అలా గే అన్నదాన ప్రభును ఆలయ కమిటీ, గురుస్వాముల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వాములు సాయిరెడ్డి, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, కృష్ణ, భక్తులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

రాజాపూర్, డిసెంబర్ 1 : అర్థిక ఇబ్బందులకు తలలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై వెంకట్‌రెడ్డి కథనం మేరకు మహబూబ్‌నగర్‌లోని రాంనగర్‌కు శివచారి(24) మండల కేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేస్తు జీవనం సాగిస్తున్నడు. జిల్లా కేంద్రంలో అద్దె ఇంట్లో ఉంటున్న తల్లి, చెల్లిని పోషించేందుకు తగిన అధాయం సరిపోవడంలేదని మదనపడేవాడు. ఇటీవల అర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోనేందుకు రైలు పట్టాలపైకి వెళ్లాడంతో కొందరు వారించి తీసుకొచ్చారు. దీంతో మృతుడి తల్లి శ్రీదేవి కుమారుడిని ఇంటికి తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి మంచిగా పని చేసుకోవాలని చెప్పి పంపించింది. ఇక్కడ రూం అద్దె, కుటుంబ ఇంటి అద్దె వంటి అర్థిక సమస్యలు ఎక్కవ కావడంతో శక్రవారం ఉదయం అద్దె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆల

మూసాపేట, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నించిన ప్రతి ఒక్కరికీ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంతోపాటు, కొత్తకోట, కౌకంట్ల, చిన్నచింతకుంట, మదనాపూర్, అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలంలోని ఆయా గ్రామాలు, గాజులపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువకులకు, రైతులకు, మహిళలకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు శ్రమించిన పోలీసులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గతం కంటే తగ్గిన పోలింగ్

- జడ్చర్లలో 81.54శాతం
- అత్యధికంగా పోలింగ్ 217 నేలబండతండా బూత్‌లో 95.39శాతం
- అత్యల్పంగా పోలింగ్ 189 బాదేపల్లి బూత్‌లో 55.08శాతం

జడ్చర్ల, డిసెంబర్ 1: జడ్చర్ల నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో గతం కంటే తక్కువగా పోలింగ్ శాతం నమోదైంది. 2018 ఎన్నికలలో 82.11శాతం పోలింగ్ నమోదుకాగా 2023లో 81.54శాతం ఓటింగ్ నమోదైంది. అంటే 0.57శాతం పోలింగ్ శాతం తగ్గింది. నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు 75 శాతం ఉన్న పోలింగ్ శాతం రాత్రి 10గంటలకు 81.54శాతానికి పెరిగింది. ఇందుకు కారణం కొన్ని చోట్ల ఈవీఎంలలో అంతరాయం ఏర్పడటం, కొన్ని చోట్ల ఒకే బూత్‌లో ఎక్కువ ఓటర్లు ఉన్న కారణంగా పోలింగ్ ఆలస్యం అయింది. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 2,20,244 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,10,783 మంది పురుషులు, 1,09,456 మంది మహిళా ఓటర్లు, ఐదుగురు ఇతరులు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 274పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా సాగాయి. జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో మొత్తం 2,20,244 మంది ఓటర్లకు గాను 1,79,600మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అందులో 91,259 పురుష ఓటర్లు, 88,337 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగంచుకోవడం జరిగింది.

అదేవిధంగా ఐదు మంది ఇతరులు ఉండగా వారిలో నలుగురు ఓట్లు వేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో అత్యధికంగా జడ్చర్ల మండలంలోని నేలబండతండా పోలింగ్ కేంద్రం 217లో అత్యధికంగా 95.39శాతం ఓట్లు పోలయ్యాయి. అదే విధంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని బాదేపల్లి 189 పోలింగ్ స్టేషన్‌లో అత్యల్పంగా 55.08శాతం ఓట్లు పోలయ్యాయి.

# ఎవరి ధీమా వారిదే..!

◆ గెలుపోటములపై నాయకుల లెక్కలు

మూసాపేట, డిసెంబర్ 1 : దేవరకద్ర నియోజవకర్గంలో గెలుస్తామని, విజయావకాశాలు మాకే ఎక్కువ గా ఉన్నాయని ఆయా పార్టీల అభ్యర్థులు ఎవరి ధీమాలో వారున్నారు. ఆయా మండలాల వారీగా పోలైన్ ఓటింగ్ శాతం అధారంగా లెక్కలేస్తున్నారు. ఓ వైపు అధిక్యం వచ్చి మనదే పైచేయి అవుతుందని, మరోవైపు ఈనెల 3వ తేదీన వెలువడే ఫలితాలు ఎటువైపు ఉంటాయోనని తర్జన, భర్జన పడుతున్నారు. దేవరదక్రలో నియోజకవర్గ పరిధిలో ఉన్న 9మండలాల్లో మొత్తం 289 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 2,35,154 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళా ఓటర్లు 1,18,031 ఉండగా, పురుషులు 1,17,123 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 98,410 ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా, మహిళలు 96,133 ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,94,5 43 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 82.73 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా నార్లకుంటలోని 119 బూత్‌లో 94.97 శాతం పోల్ కాగా అత్యల్పంగా కోత్తకోటలోని 238 బూత్‌లో 63.86శాతం పోలింగ్ అయింది.

### నియోజకవర్గంలో పోలింగ్‌లో వివరాలు..

| మండలం | పురుషులు | పోలింగ్ | మహిళలు | పోలింగ్ | మొత్తం ఓట్లు | మొత్తం పోలింగ్ | శాతం |
|---|---|---|---|---|---|---|---|
| దేవరకద్ర | 17, 643 | 15,148 | 17,889 | 14,666 | 35,532 | 29,814 | 83.91 |
| అడ్డాకుల | 10,056 | 8,514 | 10,053 | 8,487 | 20,109 | 17,001 | 85.48 |
| భూత్పూర్ | 18,975 | 15,466 | 18,859 | 15,428 | 37,834 | 30,894 | 82 |
| సీసీకుంట | 14,529 | 12,421 | 15,288 | 12,595 | 29,817 | 25,016 | 84 |
| గాజులపేట | 1,908 | 1,161 | 1,950 | 1,043 | 2,588 | 2,204 | 83.52 |
| కొత్తకోట | 25,556 | 20,793 | 25,796 | 20,051 | 51,352 | 40,843 | 79.54 |
| కౌకుంట్ల | 8,300 | 6,900 | 8,286 | 6,745 | 16,586 | 13,645 | 82.27 |
| మదనాపూర్ | 10,250 | 8,874 | 10,158 | 8,583 | 20,408 | 17,457 | 85.54 |
| మూసాపేట | 9,906 | 8,397 | 9,752 | 7,970 | 19,658 | 16,367 | 83.26 |

# పంతూనాయక్‌కు ఘన నివాళి

మహబూబ్‌నగర అర్బన్, డిసెంబర్ 1 : అమనగల్ ఎంపీపీ రామావత్ పంతూనాయ వర్ధంతి పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో శుక్రవారం గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన బిడ్డ అయిన పంతునాయక్ గిరిజన, లంబాడ జాతులు కలిసి తమ హక్కుల పోరాటం కోసం జిల్లా కేంద్రంలో గిరిజన భవానాన్ని నిర్మించారన్నారు. భారత రాజ్యాంగ ద్వారా ఆదివాసులకు కల్పించిన హక్కుల సాధన కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనం నెరవేర్చేందుకు కలిసి కట్టుగా ఉద్యమస్తామని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డెగావత్ రాజునాయక్, యాదగిరి నాయక్, గోవర్ధన్ నాయక్, రవి రాథోడ్, దేవిజా నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గిరిజన సేవా సంఘం నాయకులు

## నేడు జడ్చర్లలో ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 1 : స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో శనివారం అండర్-17 ఉమ్మడి జిల్లా బాలుర ఫుట్‌బాల్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉద యం 9 గంటలకు జడ్చర్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఐదు జిల్లాల క్రీడాకారులు బోనఫైడ్‌తో హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం 9985375737 నెంబర్‌ను సంప్రందించాలని కోరారు.